తాండూరు: కాళికామాత ఆలయంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఆర్‌బీవోఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి పూజలు

కులకచర్ల మండలం రాంపూర్‌లో కోటమైసమ్మ తల్లి బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

వికారాబాద్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు, కాలనీ వాసులు

ఘనంగా బోనాలు..

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు..
- మొక్కులు చెల్లించుకున్న మహిళలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

తాండూరు, జూలై28: తాండూరు నియోజకవర్గంలో ఆదివారం బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తాండూరు పట్టణం కాళికామాత ఆలయం తో పాటు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల పరిధిలోని గ్రామాల్లో గ్రామదేవతలకు ప్రజలు బోనాలెత్తారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఆర్‌బీవోఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డితో పాటు స్థానిక నేతలు, అధికారులు బోనాల ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. పాడిపంట బాగుండాలని కోరుకొన్నారు.

బషీరాబాద్: మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగ ఘనం గా జరిగింది. జీవన్గి– బషీరాబాద్ రోడ్డు మార్గంలో వెలిసిన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మలకు, మహిళలు ఘనంగా బోనాలను సమర్పించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, నాయకులు వెంకటేశ్ మహారాజ్, రాకేశ్ మహారాజ్, రోహిత్ మహారాజ్, శ్రీనివాస్‌రెడ్డి, సాయిలుగౌడ్, నర్సింహులు, రామునాయక్, సూర్యానాయక్, నరేశ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: మండలంలోని రేగడిమైలారంలో మంద మైసమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని బ్యాండు మేళాల మధ్య ఊరేగింపుగా మైసమ్మ దేవాలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని మైసమ్మ తల్లిని వేడుకున్నారు. మండల కేంద్రంలోని సబ్బం చెరువు కట్టపై వెలసిన మైసమ్మ తల్లికి కూడా బోనాల పండుగను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

తాండూరు: ఖాంజాపూర్‌లో మైసమ్మ తల్లికి బోనాలు ఎత్తిన మహిళలు

మర్పల్లిలో..

పెద్దేముల్: పెద్దేముల్ తండా గ్రామ ప్రజలు భవానీ మాతకు ఘనంగా బోనాలను సమర్పించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ ప్రత్యేకంగా బోనాలను తయారు చేసుకొని గ్రామ ప్రధాన వీధుల గుండా భవానీ మాత ఆలయానికి చేరుకున్నారు.ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అమ్మవారికి బోనాలను, నైవేద్యాలను సమర్పించారు. ఊరువాడ, పాడి పంటలు, పిల్లా జెల్లను సల్లంగా చూడు మాత అంటూ మొక్కులు చెల్లించుకొన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంతో పాటు కోటమర్పల్లి, కొత్లాపూర్ తదితర గ్రామాల్లో గ్రామ దేవతల బోనాలు ఘనంగా నిర్వహించారు.. ఉదయం నుంచి ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాలను అందంగా అలంకరించి గ్రామంలోని వీధులగూండా డప్పు చప్పుల్లతో శివసత్తులు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి అందరిని చల్లంగా చూడు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు.

కులకచర్ల: మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో కోటమైసమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మ వారికి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి బోనం సమర్పించి నైవేద్యం పెట్టారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి దేవాలయం వరకు డప్పులు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటమైసమ్మకు మాజీ సర్పంచ్ తిరుపతయ్య రెండు కోడెలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కడంపల్లి రఘు, గోపాల్ యాదవ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్: పట్టణంలోని శివరాంనగర్, ఇంద్రానగర్, ఎంఐజీ, సుభాష్‌నగర్ కాలనీలలో మహిళలు అమ్మవారులకు బోనాలు తీశారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో ఘనంగా ర్యాలీ తీశారు. అమ్మ వారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ బోనాల ఊరేగింపు లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు బోంబాల సువర్ణ, నవీన్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనా రాయణ, కాలనీ వాసులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పెద్దేముల్ తండా భవానీమాత ఆలయంలో..

బొంరాస్‌పేట: రేగడిమైలారంలో..

బషీరాబాద్: ఆలయం చుట్టూ బోనాలతో మహిళల ప్రదక్షిణ

దాశరథి, సినారె జయంతి ఉత్సవాలు..

సమావేశంలో మాట్లాడుతున్న డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ బందెప్పగౌడ్

వికారాబాద్, జూలై 28 : వికారాబాద్ లోని సంకల్ప విద్యాపీఠం పాఠశాలలో ఆదివారం అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో దాశరథి, సినారె జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వక్తలు పోలే విశ్వనాథం, డైట్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ బందెప్ప గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యంలోనే కాక తెలుగు సాహిత్యంలోనే వీరిద్దరి సేవ గొప్పదని చెప్పారు. సాహిత్యం అంటే పేదవాడి కడుపు ఆకలిని తీర్చేలా ఉండాలని దాశరథి చేసిన అక్షర ఆయుధ పోరాటాన్ని వివరించారు. అలాగే సినారె సినిమా పాటకి సాహిత్య రంగులద్దారు అంటూ వారి సమగ్ర వ్యక్తిత్వాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనంత సాంస్కృతిక వేదిక జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర చార్యులు, కార్యదర్శి ఆశీర్వాదం, పలువురు ప్రముఖ సీనియర్ కవులు, యువకులు పాల్గొన్నారు

కిడ్నీ బాధిత బాలుడికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి

దోమ, జూలై 28 : మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పరంగళ్ల సాయికుమార్ కుమారుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని గ్రామ కేఎస్ఆర్ ట్రస్టు సభ్యుల ద్వారా తెలుసుకున్న ట్రస్టు చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి ఆదివారం వైద్య ఖర్చులకు గాను పది వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో మేకల గోవర్ధన్ ముదిరాజ్, మణికంత, రాములు, శ్రీనివాస్, మహేశ్, లక్ష్మయ్య, వెంకట్‌రాములు, సాయి, యాదయ్య బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సేవ చేసే వారికి సమాజంలో గుర్తింపు



డాక్టరేట్ అవార్డు అందుకుంటున్న సయ్యద్ అఖిల్ అహ్మద్

పూడూరు, జూలై 28: పేదల అభివృద్ధికి కృషి చేసేవారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు డాక్టర్ మానుఏల్ తెలిపారు. పూడూరు మడలం మన్నెగూడ గ్రామానికి చెందిన సయ్యద్ అఖిల్‌అహ్మద్‌కు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీపుల్ ఫోరం ఇండియా భారత్ సేవక్ సమాజ్ వారు ఢిల్లీలోని శ్రీ సత్యసాయి ఆడిటోరియంలో సన్మానించి డాక్టరేట్ ప్రదానం చేశారు. అలాగే వరల్డ్ పీస్ ఇనిస్టిట్యూట్ యూనైటెడ్ నేషన్ ఫౌండర్ డాక్టర్ పర్వీందర్ సింగ్, తమిళనాడు స్పెషల్ కమిషనర్, రిటైర్డ్ ఐఏఎస్ సంపత్ కుమార్, డాక్టర్ మానుఏల్ అఖిల్ అహ్మద్‌కు జాతీయ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును అందజేశారు. అఖిల్ సామాజిక సేవ కార్యక్రమాలపై వారు అభినందించారు. తన సేవలను గుర్తించి సన్మానం, డాక్టరేట్ అవార్డు అందజేసిన సంస్థలకు ఆయనకృతజ్ఞతలు తెలిపారు. అఖిల్‌ను స్థానిక జిల్లా ప్రజలు అభినందించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కులకచర్ల, జూలై 28 : ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన కులకచర్ల మండల పరిధిలోని పటేల్‌చెరువుతండా గ్రామ పంచాయతీ కిచ్చన్నకుంట తండాలో ఆదివారం జరిగింది. కిచ్చన్నకుంట తండాకు చెందిన రైతు హరిశ్చందర్(36) పొలం పనుల నిమిత్తం పొలానికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు, కుటుంబసభ్యులు తెలిపారు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతిచెందిన హరిశ్చందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పూజలు

కులకచర్ల, జూలై 28 : అషాఢ మాసంలో ప్రజలను సంతోషంగా ఉంచి పంటలు సక్రమంగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఆదివారం కులకచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామ పం చాయతీ పరిధిలోని తండాలో బోగ్ కార్య క్రమాన్ని తండావాసులు నిర్వహించి సేవా లాల్ మహారాజ్‌కు, మరియమ్మ దేవతలకు పూజ లు నిర్వహించారు. తమకు జీవనో పాధిని అందించే పంటలు సక్ర మం గా పండాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విఠల్‌నాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★అజీజ్ నగర్, మొయినాబాద్ రోడ్ గేటెడ్ కమ్యూనిటీ విల్లాలో పని చేయుటకు లేడీ సెక్యూరిటీ గార్డ్స్/జెంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: నెలకు 17,000/– ప్లస్ ESI, PF. వయస్సు: 20 నుండి 35 సంవత్సరాల లోపు. టెన్త్ పాస్, హైట్: 5.5''. సెల్: 8919606707 / 9848328701.
NT-98041
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మోమిన్‌కలాన్‌లో చిన్న మొహర్రం

ధారూరు, జూలై 28: మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామంలో చిన్న మొహర్రం పండుగను ఆదివారం నిర్వహించారు. నాయకులు, గ్రామ పెద్దల ముందు యువకులు వేషధారణ ప్రదర్శించారు. ఈ వేడుకలో గ్రామ మాజీ సర్పంచ్ గడ్డమిది శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాజుగుప్తా, మునీరోద్దీన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మర్పల్లి, జూలై 28 : పట్లూర్ గ్రామంలోని దుర్గామాత, దుర్గారెడ్డి ఆలయాల నిర్మాణంలో భాగంగా దుర్గామాత, దుర్గారెడ్డి, గణపతి విగ్రహాల ఏర్పాటు ఖర్చును తాను అందివ్వనున్నట్లు జహీరాబాద్ పట్టణానికి చెందిన ప్రభాకర్‌గౌడ్ కుమారుడు అరుణ్‌గౌడ్ ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, రాజు, నవీ గౌడ్, నర్సింహులు, రామకృష్ణ, బాబురావు, శ్రీశైలం, రవి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి పట్టణానికి ఔటర్ రింగ్‌రోడ్డు

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జూలై 28: పరిగి పట్టణానికి ఔటర్ రింగ్‌రోడ్డు ఏర్పాటుకు డిజైనింగ్ నడుస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వన మహోత్సవంలో భాగంగా పరిగి మున్సిపాలిటీలోని నాలుగవ వార్డులో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 55 మందికి రూ. 54లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మా ణానికి సంబంధించిన డిజైనింగ్ కొనసాగుతున్నదని, త్వరలో అన్ని పార్టీల నాయకుల సూచనలు, సలహాలు తీసుకొని, ఔటర్ రింగ్‌రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పరిగి మున్సిపాలిటీని మరింత విస్తృతపరిచి సమీప ప్రాంతాలు కలిపి రాబోయే కాలంలో మున్సి పాలిటీ పరిధి పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి వసతులు ఏర్పాటుచేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రణాళిక ప్రకారం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో రైల్వేలైన్ పనులు మొద లవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. తుంకులగడ్డ మీదుగా రైల్వే లైన్ వెళ్తుందని, ఈ రైల్వేలైన్ పరిగి అభివృద్ధికి దోహదపడుతుందని తెలి పారు. త్వరలోనే నేవీ రాడార్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, ఇది పరిగికి తలమానికంగా నిలుస్తుందన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలలో భాగంగా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రికి విన్నవించగా తప్పనిసరిగా ప్రాజెక్టు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, కమీషనర్ వెంక టయ్య, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, మునీర్, వివిధ పార్టీల నాయకు లు తదితరులు పాల్గొన్నారు.


వన మహోత్సవంలో భాగంగా మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

విద్యాభివృద్ధికి సర్కార్ కృషి

కులకచర్ల, జూలై 28 : ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కులకచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి వాటికి నిధులను మంజూరు చేసి పనులు నిర్వహిస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు పాఠశాలలకు సంబంధించిన పనులు అప్పగించిందన్నారు. పాఠశాలల విద్యార్థులకు యూనీఫామ్స్‌ను కుట్టించే బాధ్యత అప్పగించిందని అన్నారు. గ్రామంలోని విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, ఎంఈవో అబీబ్‌హైమద్, మాజీ ఎంపీపీ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు పీరంపల్లి రాజు, ఏపీఎం శోభ, నాయకులు కుమ్మరి స్వామి, అంజిలయ్యగౌడ్, రమేశ్, గొల్ల సత్యనారాయణ, లక్ష్మి, చంద్రభూపాల్‌రావు, గ్రామస్తు లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ధారూరు, జూలై 28: ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆదివారం కెరెళ్లి గ్రామంలోని సత్యసాయి గ్రామీణ సార్వజనిక కేంద్రంలో సావిత్రమ్మ మెమో రియల్ ట్రస్టు హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సాధురం కంటి వైద్యశాల వారు 212 మందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. ఇందులో 109మందికి కంటి అద్దాలు ఉచితంగా అందించారు. 37మందికి కాట్రాక్ట్ ఆపరేషన్ అవసరం కాగా 12మందిని సాధురం కంటి అసుపత్రి హైదరాబాద్‌కు తీసుకు వెళ్లారు.ఈ శిబిరంలో సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సమన్వయకర్త చిరంజీవిరెడ్డి, , కెరెళ్లి సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామకృష్ణారెడ్డి, కెరెళ్లి సత్యసాయి సార్వజనిక కేంద్రం ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, సాధురం కంటి వైద్యశాల క్యాంపు సమన్వయకర్త యాదగిరి, రామకృష్ణ, డాక్టర్లు భగవాన్ అజిత్, లక్ష్మణ్, సభ్యులు రాజేం దర్‌రెడ్డి, అనంతయ్య, నర్సింహులు, సాయి, నారాయణ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

బీసీ కులాల లెక్కలు తేల్చండి

ఖైరతాబాద్, జూలై 28: రాష్ట్రంలో బీసీలు లెక్కలు తేల్చాలని, తద్వారా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతమవుతారని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పూర్ణచందర్ రావు అన్నారు. బీసీ సమాజ్, బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లోఆదివారం జరిగిన బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి సిఫారసులు చేయాలంటే జానాభా లెక్కలు కావాల్సిందేనన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు రిజర్వేషన్లకు సైతం కులాల వారీగా లెక్కలు దోహదపడుతాయన్నారు. అన్ని కులాలకు లెక్కలు ఉన్నా బీసీల కుల గణన లేదన్నారు. ఐక్యమత్యంతో జేఏసీగా ఏర్పడి ముందుకు వెళితేనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు, రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్, ఆమంచి రాజలింగం, వినోద, ఉమా, మహేందర్, శివన్న ముదిరాజ్ పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

కర్రె భరత్‌కుమార్ సన్మానిస్తున్న వీరశైవలింగాయత్ సమితి సభ్యులు

కులకచర్ల, జూలై 28 : మండల కేంద్రంలో శివాలయ నిర్మాణం కోసం కులకచర్ల గ్రామానికి చెందిన బ్లాక్–2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ లక్షరూపాయల విరాళాన్ని వీరశైవలింగాయ్ సంఘం పెద్దలకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్‌ను వీరశైవలింగాయత్ సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఉడికె ప్రకాశ్ సుంకరి వినోద్, రవి, శంకర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కులకచర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి, ముఖద్వారానికి లక్ష రూపాయల విలువ చేసే స్టీల్ గ్రిల్స్‌ను చేయించి ఇస్తానని గ్రామానికి చెందిన నీరటి ఆంజనేయులు, సంజీవ్‌కుమార్‌తెలిపారు. దీనికి గాను వారిని సన్మానించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668
: 80966 77962